

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com



నామాత్రంగా తనిఖీలు.. జోరుగా పంపకాలు?

- ఎన్నికల ఖర్చుపై ప్రభావం చూపని 'ముమ్మర సోదాలు'
- రాజకీయ నాయకుల సొమ్ము పట్టుబడింది ఎక్కడ.?
- పట్టుబడుతున్న నగదు, బంగారం సామాన్యులదే..

3లో...



హాస్టల్ విద్యార్థుల పాకెట్‌మనీ విడుదల చేయాలి

- కళాశాల హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ

8లో...

ఒకరికి ఒకసారే గెలుపు..!

ప్రతి ఎన్నికల్లోనూ చొప్పదండి ఓటర్ల విభిన్న తీర్పు

- ఈ సారి 'సత్యం'పై పెరుగుతున్న సానుభూతి పవనాలు
- రెండుసార్లు ఓడినా.. నిత్యం జనంలో ఉన్నారన్న సింపతి..
- ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి మంత్రంతోనే జనంలోకి 'సుంకె'
- సర్కారు వైఫల్యాలు, కాంగ్రెస్ 'ఆరుగారంటీ'లతో ప్రచారంలోకి 'మేడిపల్లి'
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా సాగుతున్న చొప్పదండిలో ఎన్నికల పోరు

నియోజకవర్గం: చొప్పదండి (ఎస్సీ రిజర్వేషన్)
మండలాల సంఖ్య: 6 (చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మాల్యాల)
మొత్తం ఓటర్లు: 2,24,687
పురుషులు: 1,10,118
మహిళలు: 1,14,466,
ఇతరులు: 03

చొప్పదండి నియోజకవర్గంలోని ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఒకరిసారి ఎన్నుకున్న నాయకున్ని కాదని మరో నాయకుని ఎన్నుకునే సంప్రదాయం ఉన్నది. అందులోనూ రెండుసార్లు ఓడిన వ్యక్తిని ఆదరించే చరిత్ర కూడా ఇక్కడ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి మంత్రంతో సిట్టింగ్ ఎమెల్యే ప్రచారం సాగిస్తుండగా.. 'నాకు ఒక అవకాశం ఇవ్వండి' అంటూ కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి అభ్యర్థిస్తున్నారు. అందులోనూ రెండుసార్లు ఓడినా నిత్యం జనంలో ఉన్నాడన్న సానుభూతిపవనాలు 'సత్యం'వైపు వీస్తున్నాయి. గత ఎన్నికల్లో 50వేల ఓట్లు సాధించి ప్రత్యర్థికి గట్టి పోటీనిచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఎలాగైనా రెండోసారి గెలవాలనే ప్రయత్నాల్లో గులాబీ పార్టీ ప్రయత్నిస్తుండగా.. ఆ పార్టీలో తెరమీదకు వచ్చిన రెబల్స్‌గ్రూపు, పలువురు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న పరిణామాలు సహా జనంలో ఉన్న సింపతితో ఈసారి గెలుపు ఖాయమంటూ 'హస్తం' శ్రేణులు ధీమాగా ఉన్నాయి. ఏదేమైనా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా నెలకొన్న చొప్పదండి పొలిటికల్ వార్‌పై ప్రత్యేక కథనం...





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

2లో...



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జిల్లాలో కొత్తగా 25వేల ఓటర్లు

- 4నియోజకవర్గాల్లో 73 మంది అభ్యర్థులు పోటీ
- 1338 పోలింగ్ కేంద్రాలు
- కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ - భగత్‌నగర్ :

అక్టోబర్ 4 నుండి జారీచేసి ఓటరు జాబితా నుండి నవంబర్ 6వ తేది వరకు జరిగిన ఎలక్టోరోల్ ద్వారా నూతనంగా కరీంనగర్ జిల్లాలో 25వేల మంది ఓటర్లు కొత్తగా నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 18 నుండి 19 సంవత్సరాల వరకు దాదాపు 5500మంది, 20 నుండి 29 సంవత్సరాల వరకు 11 వేల మంది ఓటర్లు ఉన్నారని, 587 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో భాగంగా కరీంనగర్ జిల్లాలతో పాటు జగిత్యాల, హన్మకొండ, సిద్ధిపేట జిల్లాల్లో కలిసిన మండలాలకు చెందిన వాటితో కలుపుకొని 651 లోకేషన్లలో 1338 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక బీఎల్ఓలను, ప్రతి పదిమంది బీఎల్ఓలకు ఒక బూత్ లెవల్ సూపర్‌వైజర్లను నియమించినట్టు చెప్పారు. వారిపైన సూపర్‌వైజర్లు ఉంటారన్నారు. నవంబర్ 3నుండి 10వరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా నిర్వహించిన నామినేషన్‌ల ప్రక్రియలో కరీంనగర్‌లో 38, చొప్పదండిలో 18, మానకొండూర్‌లో 20, హుజురాబాద్‌లో 33 మంది నామినేషన్లను స్వీకరించినట్టు చెప్పారు. నామినేషన్ల తిరస్కరణల, ఉపసంహరణల అనంతరం నియోజకవర్గాల వారిగా కరీంనగర్‌లో 27, చొప్పందడిలో 14, మానకొండూర్‌లో 10, హుజురాబాద్‌లో 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని, వారికి గుర్తులను కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తిచేసినట్టు తెలిపారు. అభ్యర్థుల వారిగా ఆయా నియోజకవర్గాల వారిగా ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకొని ఈవియం, వివిపాట్, సియులను పంపించినట్టు చెప్పారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘున జరగకుండా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు కలిపి 15 ఎఫ్ఎస్టి, 12 ఎస్ఎస్టి, 12 విఎస్టి, 5 వివిటి, 23 యంసిసి, 4 ఎఈఓ, 4 అకౌంటింగ్ టీమ్‌లు, 4 ఆడిట్ టీమ్‌లు పనిచేస్తున్నాయని, మొగ్దుంపూర్, సిరిసేడు, రేణికుంట, ఆర్నకొండ, పరకాల ఎక్స్‌రోడ్ వద్ద ఇంటిగ్రెడెట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 20 మహిళా, 4 పిడబ్ల్యుడి, 20 మోడల్, మొదటిసారి ఓటర్లు గుర్తించబడిన వారికోసం 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల

మిగతా 2లో...

బైండోవర్, బౌండ్‌డౌన్ అంటే?

నవతెలంగాణ - భగత్‌నగర్ :

బైండోవర్ అంటే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని పోలీసులు తహసీల్దార్ ఎదుట హాజరు పరచి బైండోవర్ చేస్తారు. వారికి మద్దతుగా ఇతరుల నుంచి పూచీకత్తు తీసుకొని బాండ్ కాగితంపై రాయించుకుంటారు. మరోసారి నేరం చేస్తే బాండ్ కాగితంపై రాయించుకున్న ప్రకారం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. జరిమానా చెల్లించకపోతే పూచీకత్తు ఇచ్చిన వారి నుంచి వసూలు చేసే అవకాశం ఉంది. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా పండుగలు, ఇతర సందర్భాల్లో కూడా అధికారులు బైండోవర్ చేస్తుంటారు.



బౌండ్‌డౌన్.. :

బైండోవర్ సమయంలో వ్యక్తిగతంగా హాజరై రాత పూర్వకంగా ఇచ్చిన మాటను అతిక్రమించడమే బౌండ్‌డౌన్ అంటారు. ఇది చట్ట ఉల్లంఘనగా మాత్రమే కానీ క్రిమినల్ కేసుగా పరిగణించరు. పోలీసులు కేసు నమోదు చేయరు కానీ తహసీల్దార్‌కు రిపోర్ట్ చేస్తారు. తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తారు. బైండోవర్ తరువాత ఆ వ్యక్తి ప్రవర్తనలో మార్పు రాకపోతే సమన్లు జారీ చేసేందుకు, జైలుకు పంపించేందుకు తహసీల్దార్‌కు అధికారం ఉంటుంది. ఆ వ్యక్తి చేసిన తప్పు లేదా నేరాన్ని బట్టి బైండోవర్ సమయంలో నిర్దేశించే జరిమానా కనీసం రూ. 500 నుంచి రూ.లక్ష వరకు విధిస్తుంటారు. ఈ కారణంగానే పోలీసులు బైండోవర్ చేసే సమయంలో తహసీల్దార్ ఎదుట హాజరుపరుస్తారు.



కుటీర పరిశ్రమగా ఇసుక అక్రమ దందా

- ఆగని అక్రమ ఇసుక రవాణా
- దృష్టి సారించని మైనింగ్ శాఖ
- పోలీసులపైనా దాడి



నవతెలంగాణ - రాయికల్

ఇసుక వ్యాపారం కొందరికి కుటీర పరిశ్రమగా మారిపోయింది. మండలంలోని శివాజీనగర్, మూటపల్లి గ్రామాల్లో ఈ దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కొందరు చోటా మోటా నాయకులు ఈ వ్యాపారానికి అండా దండాగా నిలుస్తూ మండలంలోని ఓ శాఖ అధికారికి ఒక్కో ట్రాక్టర్ కు రూ.5వేల చొప్పున ముడుపులు అప్పజెప్పుతున్నట్లు విమర్శలున్నాయి. కొత్తపేట,మూటపల్లి పెద్ద వాగులో నుండి తెచ్చిన ఇసుకను ఆయా గ్రామాల్లో ఇండ్ల ముందు వెనుక ఖాళీ స్థలాల్లో జాలి పట్టి సన్నపు ఇసుకను పట్టణాలకు సరఫరా చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి.మండలంలోని పలు గ్రామాల్లో ఈ అక్రమ ఇసుక దందా కొన్నేళ్ళుగా కుటీర పరిశ్రమలుగా విరాజిల్లుతున్నట్లు తెలుస్తుంది.

ఆగని అక్రమ ఇసుక రవాణా

ఈ నెల 17న యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించకపోగా వారి అండదండలతోనే యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న ఆరోపణలకు బలం చేకూరుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా జరుగుతున్న అధికారుల చూపు మాత్రం ఆ వైపు పడటం లేదు.

దృష్టి సారించని మైనింగ్ శాఖ

వాస్తవానికి మట్టి, ఇసుక దందాలపై మైనింగ్ శాఖ ప్రధానంగా దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది. కానీ ఆ శాఖ అధికారులు సర్కారీ అల్లుళ్ళలాగా ఆఫీసులకు పరిమితం కావడంతో ఇసుక అక్రమ రవాణా జబర్దస్త్ గా సాగుతుంది.మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తీసుకొచ్చిన ఇసుకను పట్టణాల్లోని సిమెంట్ బ్రిక్స్,బిల్డింగ్ నిర్మాణ వ్యాపారస్తులకు విక్రయిస్తున్న ఏ శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది.

పోలీసులపై దాడి

గతంలో శివాజీ నగర్ కు చెందిన పలువురు వెంకట్రావుపేట గోదావరి నుండి రాత్రుల్లో అక్రమ ఇసుక రవాణా చేసే సమయంలో మల్లాపూర్ పోలీసులపై దాడి చేసిన ఘటనతో ఆ గ్రామంలో తనిఖీల కోసం వెళ్లాలంటేనే అధికారులు జంకుతారని గుస గుసలు వినిపిస్తున్నాయి.

ఇసుక దందాపై దష్టి సాధించకపోతే ప్రజల్లో నుంచి వెలువెత్తుతున్న విమర్శలు నిజమే అనక తప్పదేమో...? మరి సంబంధిత అధికారులు ఈ విషయంలో ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



ఒకరికి ఒకసారే గెలుపు

- ప్రతి ఎన్నికల్లోనూ చొప్పదండి ఓటర్ల విభిన్న తీర్పు
- ఈ సారి 'సత్యం'పై పెరుగుతున్న సానుభూతి పవనాలు
- రెండుసార్లు ఓడినా.. నిత్యం జనంలో ఉన్నారన్న సింపతీ..
- ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి మంత్రంతోనే జనంలోకి 'సుంకె'
- సర్కారు వైఫల్యాలు, కాంగ్రెస్ 'ఆరుగారంటీ'లతో ప్రచారంలోకి 'మేడిపల్లి'
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా సాగుతున్న చొప్పదండిలో ఎన్నికల పోరు

నియోజకవర్గం: చొప్పదండి (ఎస్సీ రిజర్వేషన్)
మండలాల సంఖ్య: 6 (చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మాల్యాల)
మొత్తం ఓటర్లు: 2,24,687
పురుషులు: 1,10,118
మహిళలు: 1,14,466,
ఇతరులు: 03



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

చొప్పదండి నియోజకవర్గంలోని ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఒకరిసారి ఎన్నుకున్న నాయకున్ని కాదని మరో నాయకుని ఎన్నుకునే సంప్రదాయం ఉన్నది. అందులోనూ రెండుసార్లు ఓడిన వ్యక్తిని ఆదరించే చరిత్ర కూడా ఇక్కడ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి మంత్రంతో సిట్టింగ్ ఎమెల్యే ప్రచారం సాగిస్తుండగా.. 'నాకు ఒక అవకాశం ఇవ్వండి' అంటూ కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి అభ్యర్థిస్తున్నారు. అందులోనూ రెండుసార్లు ఓడినా నిత్యం జనంలో ఉన్నాడన్న సానుభూతిపవనాలు 'సత్యం'వైపు వీస్తున్నాయి. గత ఎన్నికల్లో 50వేల ఓట్లు సాధించి ప్రత్యర్థికి గట్టి పోటీనిచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఎలాగైనా రెండోసారి గెలవాలనే ప్రయత్నాల్లో గులాబీ పార్టీ ప్రయత్నిస్తుండగా.. ఆ పార్టీలో తెరమీదకు వచ్చిన రెబల్స్‌గ్రూపు, పలువురు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న పరిణామాలు సహా జనంలో ఉన్న సింపతితో ఈసారి గెలుపు ఖాయమంటూ 'హస్తం' శ్రేణులు ధీమాగా ఉన్నాయి. ఏదేమైనా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా నెలకొన్న చొప్పదండి పొలిటికల్ వార్‌పై ప్రత్యేక కథనం...

చొప్పదండి నియోజకవర్గంలో 1985 నాటి ఎన్నికల నుంచి పరిశీలించినా వచ్చిన ప్రతి ఎన్నికల్లోనూ ఇక్కడి ఓటర్లు కొత్త నాయకున్నే ఎమ్మెల్యేగా ఎన్నుకుంటూ వస్తున్నారు. అందులోనూ వరుసగా రెండుసార్లు ఓడిన నాయకునికే గెలుపుబాటలు వేశారు. ఇందుకు వరుసగా రెండుసార్లు ఓడి తరువాత గెలిచిన మాజీ ఎమ్మెల్యే కొడూరి సత్యనారాయణ గౌడ్ పర్యాయం అద్దం పడుతోంది. చొప్పదండి ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారిన 2009లో టీడీపీ నుంచి సుద్దాల దేవయ్య గెలిచారు. 2014లో ఆయన పార్టీ మారి కాంగ్రెస్ తరుపున పోటీ చేయగా ఓటర్లు ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి బొడిగెశోభకు పట్టంగట్టారు. ఆ సమయంలో టీడీపీ, బీజేపీ కూటమి తరుపున పోటీ చేసిన మేడిపల్లి సత్యం మూడోస్థానంలో నిలిచారు. 2018లో బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చి సుంకెను బరిలో దింపగా.. ఆయన గెలిచారు. ఇలా ప్రతి పర్యాయంలో గెలిచిన ప్రతి వ్యక్తులు మారుతూ వచ్చారు.

'సుంకె'కు అనుకూలతలు, ప్రతికూలతలు...

గతంకంటే భిన్నంగా ఇక్కడి నియోజకవర్గంలో సీఎం రిలీఫ్‌ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులు ఎప్పటికప్పుడు పంపిణీ చేశారన్న సానుకూలత అధికారపార్టీ అభ్యర్థికి ఉంది. మరోవైపు గాయత్రీ పంపు హౌజ్ నిర్మాణం, చొప్పదండి మున్సిపాలిటీ కావడం సుంకె హయాంలోనే జరిగాయి. కొండగట్టు అభివృద్ధికి నిధుల మంజూరూ వంటి అంశాలు సానుకూలతలుగా ఉన్నాయి. ఇదే సమయంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, కులవసంఘ భవనాలకు,దళిత బంధు కు కమీషన్లు తీసుకున్నారనే విమర్శలూ ఉన్నాయి. మండల, గ్రామస్థాయి నాయకులతో కొంత సంబంధాలు నెరపడంలో విఫలమయ్యారనే వాదనా ఉంది. తమకు విలువ ఇవ్వడం లేదని ఎమ్మెల్యేపైనే పార్టీ అధిష్టానానికి పలువురు ఫిర్యాదు చేసిన సందర్భాలూ ఉండగా ఏకంగా ఆయనకు మళ్లీ పార్టీ టిక్కెట్ ఇవ్వొదంటూ రెబల్స్ తెరమీదకు వచ్చిన పరిణామాలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం సహా పలువురు పార్టీ వీడి కాంగ్రెస్‌గూటికి చేరుతుండటం అధికాపార్టీని కలవరపెడుతోంది.

రెండుసార్లు ఓడిన 'సత్యం'కు సానుభూతి పవనాలు...

మేడిపల్లి సత్యం 2014, 2018 ఎన్నికల్లో రెండుసార్లూ ఓడి రెండో స్థానంలో నిలిచారు. గత ఎన్నికల్లో 50ఓట్లు సాధించి గట్టిపోటీనే ఇచ్చారు. రెండుసార్లు ఓడినప్పటికీ ఆయన నియోజకవర్గాన్ని వీడలేదు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ధర్నాలు, ఆందోళనలతో జనం మధ్యనే ఉన్నారు. ప్రధానంగా బోయినిపల్లి, రామడుగు, గంగాధర మండలాల్లోలో ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం విషయంలో, ధాన్యం కొనుగోళ్లు, తూకంలో మోసాలపై రైతుపక్షాన నిలబడిన సందర్భాలు చాలా ఉన్నాయి. సమస్యలు ఉన్న చోటికి ఎమ్మెల్యే వస్తలేడని, ఆయన పట్టించుకోవడం లేదనే విమర్శను చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే విషయంలో మేడిపల్లి ముందున్నారన్న గుర్తింపు ఉందని చెప్పవచ్చు. పార్టీలో రెబల్స్ బెడద లేకపోవడం, ఇటీవలి కాలంలో పెరుగుతున్న చేరికలు వంటి పరిణామాల మధ్య కాంగ్రెస్ 'ఆరు గ్యారంటీ'లను ప్రజల్లోకి తీసుకెళ్తూ 'నాకు ఒక అవకాశం ఇవ్వండి' అంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. అందులోనూ వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజనలో రిజర్వేషన్ మారిపోయే అవకాశం ఉండటంతో ఈ ఎన్నికలే ఎస్సీ రిజర్వ్ స్థానానికి చివరిగా భావిస్తున్నారు. ఈసారి ఎలాగైనా విజయాన్ని నమోదు చేయాలని కాంగ్రెస్ గట్టి పట్టుదలతోనే ఉండటం, అందుకు రెండుసార్లు ఓడినా జనంలో ఉన్నాడన్న సింపతి 'మేడిపల్లి' ఉండటం.. తమ గెలుపుతథ్యమనే ధీమాలో 'హస్తం' శ్రేణులు ఉన్నాయి.

సంవత్సరం	గెలిచిన ఎమ్మెల్యే	పార్టీ	పోలైన ఓట్లు
2018	సుంకె రవిశంకర్	బీఆర్ఎస్	91090
2014	బొడిగెశోభ	బీఆర్ఎస్	86841
2009	సుద్దాల దేవయ్య	టీడీపీ	68841
2004	సానమారుతి	టీడీపీ	45211
1999	కే.సత్యనారాయణగౌడ్	కాంగ్రెస్	54754

జిల్లాలో కొత్తగా 25వేల ఓటర్లు

▸ మొదటిపేజీ తరువాయిం



కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రానికి రాలేని 80 సంవత్సరాలు పైబడిన 644 మంది, 40శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న 373 మందికి, కోవిడ్ బాధితుల కోసం హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించినట్టు చెప్పారు. 178 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రచారాన్ని ఏవిధంగా కోనసాగించాలన్న ఖచ్చితంగా ముందస్తుగా అనుమతిని పొందాల్సి ఉంటుందని, నిబంధనల ఉల్లంఘనపై వచ్చె ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు వారి సందేహాల నివృత్తికి 1950 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. సివిజిల్ 174 ఫిర్యాదులు స్వీకరించగా అందులో 134 సరైన ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని, మరో రెండు కేసులపై ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేస్తామన్నారు.

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

3

జగిత్యాల

ఆదివారం | 19 నవంబర్ 2023 | www.navatelangana.com

నామమాత్రంగా తనిఖీలు.. జోరుగా పంపకాలు?

- ఎన్నికల ఖర్చుపై ప్రభావం చూపని 'ముమ్మర సోదాలు'
- రాజకీయ నాయకుల సొమ్ము పట్టుబడింది ఎక్కడ.?
- పట్టుబడుతున్న నగదు, బంగారం సామాన్యులదే..



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు చేస్తున్నారు. తనిఖీల్లో పట్టుబడుతున్న నగదు, బంగారం, ఇవన్నీ చూస్తుంటే ఎన్నికల కమిషన్ పకడ్బందీగా వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. కానీ వాస్తవం వేరు. అధికారులు చేస్తున్న నిబంధనలేవీ నాయకుల ముందు నిలవడం లేదు. తనిఖీల దారి తనిఖీలదే.. పంపకం దారి పంపకానిదే అన్నట్లుగా కనిపిస్తుంది. ఎన్నికలంటేనే డబ్బు ప్రవాహంగా మారిన సంగతి తెలిసిందే. ధరలు పెరగడంతో ఖర్చులు మునుపటి కంటే రెట్టింపయ్యాయి. అయినప్పటికీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ఖర్చుకు తగ్గేదేలే అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో అభ్యర్థి రోజువారీ ప్రచార ఖర్చు రూ. లక్షలు దాటుతోంది. ఇంత డబ్బు ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారన్నది బ్రహ్మరహస్యంగా మారింది. ఎన్నికల్లో నిలిచే వరకు ఖర్చు ఒక ఎత్తు అయితే బరిలో నిలిచాక గెలిచేందుకు ఖర్చు మరో 'స్థాయి'ని దాటి పెట్టాల్సిన ఆవశ్యకత అన్ని పార్టీల అభ్యర్థులకు ఎదురవుతుంది.

ఎప్పుడో చేర్చేశారా.!

ఎన్నికల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టకుండా నిలువరించే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ అనేక నిబంధనలు అమలు చేస్తోంది. గత నెల 9న షెడ్యూల్ వెలువడిన వెంటనే 18 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 18 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, 18 ఎంసీసీ బృందాలు, 6 వీడియో బృందాలు, 91 సెక్టోరల్ అధికారుల నియామకం జరిగింది. 7 అంతరాష్ట్ర చెక్ పోస్టులు, 8 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు షురూ చేశారు. ఈ నెల 15 వరకు జిల్లాలో రూ. 14522610 విలువైన సొత్తు పట్టుబడింది. కానీ ఇందులో ఏ అభ్యర్థి సొమ్మూ పైసా లేదు. వ్యాపారులు, సామాన్యులు తీసు కెళ్తున్న డబ్బు, బంగారమే ఎక్కువగా ఉంది. రాజకీయ నాయకులు ఎప్పుడో తమ సొమ్మును నిల్వ చేశారనే చర్చ ప్రజల్లో జరుగుతోంది.

ఈసీ లెక్కలు ఒకలా.. అసలు ధరలు మరోలా ..

చాయ్ రూ.5.. కాఫీ రూ.6.. సమోసా రూ.10.. పులిహోర రూ.30.. చికెన్ బిర్యానీ రూ.140.. ఇవీ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయించిన ధరలు. బహిరంగ విపణికి, ఈసీ నిర్ణయించిన ధరలకు వ్యత్యాసముంది. దీంతో ఈసీకి లెక్కలు సమర్పించడం సవాలేనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గరిష్ఠ వ్యయాన్ని ఎన్నికల సంఘం రూ.28 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచింది. కానీ ఎన్నికల సంఘం ఖరారు చేసిన ధరలు అభ్యర్థులకు దడ పుట్టిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న ధరలకు, ఈసీ నిర్ణయించిన ధరలకు అసలు పొంతనే చర్చ జరుగుతోంది.

రాత్రి వేళల్లో అంతర్గత సమావేశాలు, దావతులు...

ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం చేపట్టిన అభ్యర్థులు రాత్రివేళ పార్టీ ముఖ్య నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. రోజు జరిగే పరిణామాలను నాయకుల ద్వారా తెలుసు కుంటున్నారు. గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై వారితో చర్చిస్తున్నారు. రానున్న రోజుల్లో అందరూ సమన్వయంతో పనిచేసేందుకు పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రధానంగా వివిధ సామాజిక వర్గాల్లోని ముఖ్యులు తమకు అనుకూలంగా పని చేసేలా మంతనాలు చేస్తున్నారు. ఆయా సామాజిక వర్గాలతో రహస్య సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనంలు నిర్వహిస్తున్నారు. రోజు రోజుకు ఆయా పార్టీల దావ తులు పెరుగుతున్నాయి. సామాజికవర్గాల వారీగా, యువత కు ఎక్కడికక్కడ జోరుగా దావతులు ఏర్పాటు చేస్తూ మచ్చిక చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

అన్ని పార్టీలు మునుగోడు ఫార్ములా అమలు..

మునుగోడు ఉప ఎన్నికలో అవలంభించిన ఫార్మూలాను అన్ని పార్టీల అభ్యర్థులు అవలంభిస్తున్నారు. అప్పుడు సక్సెస్ కావడంతో ఈ ఎన్నికల్లోనూ ఆశలు పెట్టుకున్నారు. ఓటర్ లిస్టు ప్రకారం వారు ఉంటున్న ప్రాంతాల్లోనే సమావేశాలు నిర్వహిస్తూ వారిని ఓ చర్యలు చేపడుతున్నారు. 100 మందికి అవసరాన్ని బట్టి ఒకరు, ఇద్దరు వ్యక్తులను ఇన్ చార్జిలుగా నియమిస్తున్నారు. అన్ని వారే చూసు కునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఖర్చుపెట్టి తీసుకొచ్చిన తర్వాత ఓటు బదిలీ కాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. అంతేకాదు ఇతర పార్టీల వారిని కలువకుండా, నేరుగా వారిని పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకొచ్చే ప్రణాళికలు చేపట్టినట్లు పార్టీ నేతలు తెలిపారు. ఏది ఏమైనా ఈసారి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోయిన వారందరిని ఎంత ఖర్చు అయినా సరే తిరిగి వారి సొంత గ్రామాలకు తీసుకొచ్చే చర్యలు తీసుకుంటున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్లాపూర్



ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ ఘటన మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కుటుంబీకుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దండ వేణి ధర్మరాజు (43) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలుమార్లు ఆస్పత్రి లో చికిత్స పొందిన ఆరోగ్యం బాగుపడకపోవ డంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

అధ్వానంగా మరుగుదొడ్లు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



జగిత్యాల పాత బస్టాండ్‌లో మురుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు మున్సిపాలిటీ కార్యాలయంలోని మరుగుదొడ్లను ఉపయోగిస్తుంటారు. అయితే వారు ఉపయోగించే మరుగుదొడ్లకు తలుపు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తలుపులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.

రెయిన్‌బోలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-కథలాపూర్

మండల కేంద్రంలోని రెయిన్బో పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేం దుకు మాక్ పోలింగ్ శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ.. ఓటు విలువను విద్యార్థులకు తెలిసేలా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమ లత, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మల్లాపూర్

కోరుట్ల పట్టణానికి చెందిన పుట్టపర్తిని నితిన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన నితిన్‌కు స్నేహితులు చికిత్స నిమిత్తం రూ.40 వేల విరాళాలు సేకరించగా, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ యజమాన్యం రూ. 20వేల అందించారు. డబ్బును మొత్తం వారి కుటుంబ సభ్యులకు మిత్రుడు వెంకటేష్ శనివారం అందజేశారు.

ఆది శ్రీనివాస్ ప్రచారం

నవతెలంగాణ- కథలాపూర్

మండలంలోని చింత కుంటా, భూషణ్‌రావుపేట, పెగ్గెర్ల, ఊటుపల్లి గ్రామాల్లో వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు.



ఆర్ఐకి బిఎల్ఓల వినతి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం ఆర్ఐ గంగాధర్‌కు బిఎల్వోలు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. జూన్‌లో బిఎల్వోలు చేసిన పనులకు కొందరికి డబ్బులు వచ్చాయని, మిగత 8 మందికి కూడా డబ్బులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమీ సుల్తానా, సుందరగిరి గంగమని, జాలిగామ రమాదేవి, గిరిజ, ఇందిరా, విజయలక్ష్మి, పద్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి

నవతెలంగాణ-పెగడపల్లి



పెగడపల్లి మండల పరిధిలోని సుద్దపెల్లి గ్రామ ఎంపీటీసీ సింగ సాని విజయలక్ష్మిని కాంగ్రెస్ మండల మహి ళా అధ్యక్షురాలిగా నియమించారు. కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్‌కు సింగసాని విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

c
m
y
k

నవతెలంగాణ 4
రాజన్న సిరిసిల్ల
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వ్యూహాలపై చర్చ



సిరిసిల్లలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్

నవతెలంగాణ - సిరిసిల్ల :

సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల పోలింగ్ బూత్ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కమిటీ ఇన్‌చార్జిలైన ఎన్నికల వారియర్స్‌తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ సమావేశమయ్యారు. శనివారం సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)ను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలైన ఎన్నికల వారియర్స్‌తో వినోద్ కుమార్ పలు అంశాలపై చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల పోల్ మేనేజ్మెంట్‌పై, పోలింగ్ సమయంలో ఎలాంటి వ్యూహాలు అనుసరించాలన్నా విషయాలను వివరించి.. పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలకు ఉన్న గురుతర బాధ్యతలను వినోద్ కుమార్ గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను ఒక్కొక్కటిగా ప్రజలకు విపులంగా తెలుపాలని వినోద్ కుమార్ పోలింగ్ వారియర్స్‌కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు మరోసారి గుర్తుచేయాలని వినోద్ కుమార్ తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు సాగిన ఉద్యమ, ప్రభుత్వ పాలన, సాధించిన విజయాలు, ఇంకా సాధించాల్సి ఉన్న పలు అంశాలను వినోద్ కుమార్ వివరించారు. పోలింగ్ బూత్‌లలో వారియర్స్ ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఉన్న ఓటర్స్ అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వినోద్ కుమార్ పోలింగ్ వారియర్స్ కు సూచించారు. రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే.టీ.ఆర్. ను గత ఎన్నికల కన్నా ఈసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అందు కోసం ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలని వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామా రావు, పొత్గల్ ప్యాక్స్ చైర్మన్ తన్నీరు బాపు రావు, రెండు మండలాల పార్టీ పోలింగ్ బూత్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్‌లు జాగ్రత్త

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం పడటంతో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు కొత్తగా 384బ్యాలెట్ యూనిట్లను కేటాయించింది. జిల్లాకు చేరుకున్న వీటిని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ పర్యవేక్షణలో ఎన్నికల సంఘం నిబంధన మేరకు సర్దాపూర్ వ్యవసాయ గోడౌన్లో అధికారులు అన్ని బ్యాలెట్ యూనిట్ లను స్కానింగ్ చేసి భద్రపరిచారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కొత్తగా జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్లకు ఈనెల 20, 21వ తేదీన ఫస్ట్ లెవెల్ చెకప్ నిర్వహించి, ర్యాండమైజేషన్, మాక్ టెస్టింగ్ పూర్తి చేసి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు కేటాయించనున్నారు. పరిశీలనలో కలెక్టర్ వెంట ఉప తహసిల్దార్ రెహమాన్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీంలు ఉన్నారు.

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పద్మశాలి రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అన్నారు. శనివారం సిరిసిల్లా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత రంగాన్ని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసి, నిర్వీర్యం చేసిందన్నారు. పద్మశాలి వర్గాన్ని కేవలం వారిని ఓటు బ్యాంక్ కోసమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలను పూర్తిగా రద్దు చేసి, కేంద్ర సహకార బ్యాంక్‌లలో చేనేత సంఘాలకు సభ్యత్వం లేకుండా చేసి, రుణాలు రాకుండా చేశారని దుయ్యబట్టారు. చేనేత రంగం పట్ల, పద్మశాలిల పట్ల ప్రభుత్వానికి ప్రేమ ఉంటే సిరిసిల్ల సీటు పద్మశాలీలకు కేటాయించేది అన్నారు. ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. సిరిసిల్లా సమాజం మార్పు దిశగా అడుగులు వేయాలని, సిరిసిల్లా ప్రజలందరు స్థానికుడు, యువకుడైన పత్తిపాక సురేష్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. పత్తిపాక సురేష్‌కు మద్దతు తెలిపిన వారిలో పద్మశాలి రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘం, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, కార్యనిర్వాహక అధ్యక్షులు చిందం అంకారపు సునిత, జడల చిరంజీవి, కుడికాల భాస్కర్, బింగి రాణి, దూడం అంజలి, దాసరి జయగౌరి, చెన్నూరు సునిత, అనుముల కళావతి ఉన్నారు.

వీర్నపల్లిలో బీఆర్ఎస్ ర్యాలీ

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, మండల అధ్యక్షురాలు గుగులోతు కళ తిరుపతి నాయక్ , గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో నాఫ్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య ప్రచారంలో పాల్గొని కేటీఆర్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కళావతి సురేష్ నాయక్, సర్పంచ్ దినకర్ సెస్ డైరెక్టర్ మల్లేశం, ఉపసర్పంచ్ రవి, రామస్వామి, ఎంపీ వైస్ చైర్మన్ తులసిరామ్, చంద్రం, భగ వంతం, లింబాద్రి, శ్రీరామ్ నాయక్ ఉన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండల ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యం జోసెఫ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటి దినకర్, జెడ్పీటీసీ కళావతి సురేష్ నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, ఉప సర్పంచ్ రవి, మండల మహిళ అధ్యక్షురాలు కళ, యూత్ అధ్యక్షులు దేవ రాజు, కో ఆప్షన్ ఉస్మాన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జోసెఫ్, ఉపాధ్యక్షులు శివ కుమార్, సతీష్, గౌరవ అధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శంకర్, కార్యదర్శి కాశిం,నరసయ్య, కోశాధికారి అనిల్ క్లబ్ సభ్యులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ డైరెక్టర్‌లు నాయకులు ఉన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- పెగడపల్లి : పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల గ్రామానికి చెందిన పురం భూలక్ష్మి కూతురు వివా హానికి శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సభ్యు లు దాతల సహాయంతో రూ.46 వేల, పుస్తే మెట్టెలు శనివారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పెంట శ్రీనివాస్, ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ చేపూరి మల్లేష్‌గౌడ్, కమలశ్రీ, ఎండి సత్య నారాయణ రావు, చేపూరి సంతోష్ గౌడ్, చింతపండు విట్టలు, లింగంపల్లి లచ్చయ్య ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

55 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-రాయికల్/ సారంగపూర్ : 55 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, కాంగ్రెస్ వస్తే రాష్ట్రమంతా కటిక చీకట్లు అలుము కుంటాయని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ గెలిస్తే ఎవరికీ లాభం లేదని, ఇక కాంగ్రెస్‌కు 55 ఏండ్లుగా అవకాశం ఇస్తే ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ తాగు, సాగు నీరు కూడా ఇవ్వలేదని, రుణమాఫీ నిధులు విడుదల కానివ్వకుండా ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో బీడీ కార్మికులను కనీసం గుర్తించ లేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని పేర్కొన్నారు.



కవితకు అస్వస్థత..

శనివారం ఉదయం రోడ్ షో నిర్వహిస్తుండగా ప్రచార వాహనంపై నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత స్పృహ తప్పి పడిపోయ్యారు. వెంటనే స్పందించిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆమెకు సపర్యలు చేశారు. అక్కడే ఉన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ కవితకు ప్రాథమిక చికిత్స అందించారు. అస్వస్థతకు గురైనా వెంటనే తిరిగి ఆమె కోలుకుని ప్రచారంలో పాల్గొన్నారు. బీర్పూర్ మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత,ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్, నాయకులు శ్రీధర్, అనిల్, రామ్మూర్తి పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



నవతెలంగాణ- జగిత్యాలటౌన్

ఓట్ల కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శని వారం జగిత్యాల జిల్లా నూకపల్లిలోని డాక్టర్ వి.ఆర్.కే. కళాశాలను అదనపు కలెక్టర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు సందర్భంగా వి.ఆర్.కే కళాశాలలో ఏర్పాట్లను ఈ నెల 28లోగా పూర్తి చేయాలని, పోలింగ్ తర్వాత ఈవీఎం లెక్కింపు కేంద్రాలలో భద్రపరచడం జరుగు తుందన్నారు. ఆ లోపల లెక్కింపు కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీ వెంకటస్వామి, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్‌బాబు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ పాల్గొన్నారు.

పల్లెల్లో వాడిపోతున్న కమలం..

బీజేపీకి 200మంది రాజీనామా..



నవతెలంగాణ - వేములవాడ

ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ కమలం పల్లెల్లో వాడిపోతూ వస్తున్నది. ఇటీవల బీజేపీలో టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి వేరే వ్యక్తికి కేటాయించడంతో తీవ్ర మానసిక వేదనకు గురైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో వేములవాడ నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ సందర్భంగా శనివారం కథలాపూర్, మేడిపల్లి, చందుర్తి మండలాలోని దాదాపు 200 మంది బీజేపీకి రాజీనామా చేసి తులా ఉమా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుల ఉమ మాట్లాడుతూ బీజేపీకి డిపాజిట్ దక్కకుండా చేయాలని, ఆ పార్టీ ఉనికి లేకుండా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సర్కార్‌లోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని



మాట్లాడుతున్న పుట్ట మధూకర్

ముస్లీం మైనార్టీలకు బీఆర్ఎస్ సర్కార్‌లోనే పెద్దపీట వేసినట్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ముస్లీం మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు తెలుపుతూ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత హిందూ,ముస్లీంలు కలిసి ఉంటు న్నామన్నారు. ముస్లీం మైనార్టీల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, ఇప్పటికే మైనార్టీ విద్యార్థుల కోసం అనేక గురుకుల పాఠశాలలు, షాదీ ముబారక్‌తో పాటు మైనార్టీ బంధును సైతం ప్రకటించడం జరిగిందన్నారు.కమాన్‌పూర్‌లో ముస్లీం మైనార్టీల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు.

44, 37వ డివిజన్‌లలో సోమారపు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:



ప్రచారం నిర్వహిస్తున్న సోమారపు సత్యనారాయణ

రామగుండం కార్పొరేషన్ 44, 37వ డివిజన్ల పరిధిలోని జవహార్ నగర్, భరత్‌నగర్‌లో రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. నాయకులు తుమ్మల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వ ర్యంలో ఇంటింటికి తిరుగుతూ వజ్రం గుర్తుకు ఓటు వేయాలని సోమారపు సత్యనారాయణ కోరారు. గుడిశాల కమల్ గౌడ్, కుమార్, లక్ష్మణ్, తిరుపతి, సురేష్, శంకర్ ఆధ్వర్యంలో ఈ ప్రచారం జరిగింది. ఇప్పటికే తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోమారు అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, కిషన్ రావు, వీరన్న తదితరులున్నారు.

కొప్పులను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ధర్మారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మండలంలోని బొట్ల వనపర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గడపగడపకు తిరుగుతూ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడపక ప్రమీల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కలపల్లి లింగయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రెడపాక శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు పెంచల రాజేశంలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతి కుటుంబానికి భరోసా

ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్..టీబీజీకేఎస్ నాయకులు

నవతెలంగాణ-రామగిరి



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తొమ్మిదేం డ్లుగా సుపరి పాలన అందిస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ నేతృత్వంలో రూపకల్పన చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు అన్నారు. అసెంబ్లీఎన్నికల ప్రచారంలో భాగంగా రామగిరి మండలం సెంటనరీకాలనీ జోన్ 2లో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్టమధూకర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు అభివృద్ధి, సంక్షేమపథకాలు, పుట్ట మధూకర్ చేసిన సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఓట్ల కోసమే వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మితే ఐదేండ్లు గోసపడుతామన్నారు.

రామగుండంలో రామరాజ్యం కావాలంటే వజ్రం గుర్తు గెలవాలి

▸ మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

రామగుండంలో రామరాజ్యం కావాలంటే వజ్రం గుర్తు గెలవాలని మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. స్థానిక గౌతమ్‌నగర్‌లోని సోమారపు సత్యనారాయణ గృహంలో రామగుండం నియోజకవర్గ సోమారపు సత్యనారాయణ ఎస్ఎస్ యూత్ టీం యువ సమ్మేళనం బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రామగుండంని తాను ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. అదేవిధంగా ఇక్కడ మెడికల్ కాలేజీ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నా హయాంలోనే మంజూరు అయ్యిందని, కొందరు తామే చేయించామని గొప్పలు చెప్పుకుంటు న్నారని, అది అబద్ధమని అన్నారు. మళ్ళీ నేను గెలిచాక గంగమ్మ తల్లిని శుద్ధి చేయించి, స్వచ్ఛమైన మంచి నీరు 24 గంటలు అందిస్తానని తెలిపారు. వజ్రం గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని సోమారపు సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, పత్తి సంజీవ్, పిడుగు కష్ణ, సురేష్ పటేల్, సునీల్ కుమార్, సురేందర్, ధరణి సంజీవ్, కిషోర్, శ్యామ్ రాజ్, అరవింద్ యాదవ్ తదితరులున్నారు.

టూరిస్ట్ నాయకులను నమ్మితే మోసపోతాం

మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని



ప్రచారం నిర్వహిస్తున్న పుట్ట శైలజ

ఐదేండ్లకోసారి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే టూరిస్టు నాయకులను నమ్మితే మోసపోతామని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతూ మంథని మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజ్‌పల్లి, శ్రీరాంనగర్‌లలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా సేవలను ఆమె వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో మనం ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఐదేండ్లలో ఏం చేసిండని ఆలోచించాలని, ఒక్కరికైనా సాయం చేసిండా అని ఆమె ప్రశ్నించారు. మన బిడ్డల కోసం ఆరాటపడే పుట్ట మధూకర్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆమె కోరారు.ఆమె వెంట స్థానిక వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-ముత్తారం:



మాట్లాడుతున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం ముత్తారం మండలం శుక్రవారం పేట, రామకష్టాపూర్, సీతంపేట, ఖమ్మం పల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం వంటి పథకాలను అమలు చేయడం జరుగు తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం మండలం మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, ముత్తారం సర్పంచ్ తూటీ రజిత, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జీ కోల విజయ్‌లు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు అండగా కేసీఆర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్

సింగరేణి కార్మికులకు అండగా సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ ఉంటారని, జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాల పేరిట పునరుద్ధరించి కార్మిక వారసులకు సింగరేణిలో ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజ కవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. శనివారం ఆర్జీ-1 పరిధిలోని 2వ బొగ్గుగని వద్ద కార్మికులను కలిసి మాట్లాడారు. సింగరేణి యాజ మాన్యం ఎలక్షన్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పేరిట కార్మికులను కలవకుండా చేయడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, గంద్ర దామోదర్ రావులు పాల్గొన్నారు.

మంథని పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-మంథని



మంథని నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంథని సీఐ సతీష్,ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జయహో నినాదాల మధ్య సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ జవాన్లు కలిసి మంథని పోలీస్ స్టేషన్ నుంచి శ్రీపాద చౌక్ మీదుగా మంథని డిపో వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఆర్థిక సహాయం



ఆర్థికసహాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గ్రామానికి చెందిన దుబాసీ పద్మ సారయ్యల కూతురు శ్రీదివ్య ఆమె తల్లిదండ్రులు చిన్న తనంలో మరణించగా, ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో చిన్నమ్మ బాబాయి అయినా బోమ్మేల లలిత ప్రభాకర్ వద్ద జీవనం సాగిస్తుంది. 25న ఆమెకు వివాహం నిశ్చయించారు. ఆమె వివాహానికి సుగుణకు ఆర్థిక సహాయంతో పాటు పెళ్లి బట్టలు బీఆర్ఎస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మార్కెట్ మిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్యలు పాల్గొన్నారు.

జీడీకే-2, 2ఏ గనుల తనిఖీ



గనిలోకి దిగుతున్న జీఎం, అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే 2, 2ఏ గనులను ఆర్జీ-1జీఎం చింతల శ్రీనివాస్ శనివారం మొదటి షిప్టులో తనిఖీ చేశారు. గనిలోని ఎస్ఎస్ 13/2 ప్యానెల్ 2వ సీమ్‌లోని పని స్థలాలను పరిశీలించారు. కార్మికులకు ప్యానల్‌కు సంబంధించిన సూచనలు ఇవ్వడంతో పాటు, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ జీఎం డి.రామస్వామి, గని మేనేజర్ జె.తిరుపతిలు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు పూసల సంఘం కృషి



మాట్లాడుతున్న పూసల సంఘం నాయకులు


నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పూసల సంఘం కృషి చేస్తుందని తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోల తిరుపతి ప్రకటించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో పూసల సామాజిక వర్గాన్ని సంచార జాతులుగా గుర్తించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మ కిషన్, నాయకులు ముద్రకోల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

రామగుండం టీఎల్పీ అభ్యర్థి గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:



రామగుండం ప్రజలు ఒక్క అవ కాశం ఇవ్వాలని, టెలివిజన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని రామగుండం టీఎల్పీ అభ్యర్థి గొర్రె రమేష్ కోరారు. శనివారం అంగడి బజార్, గోదావరిఖని మార్కండేయ కాలనీ, ప్రియాంకనగర్, సీఎస్పీ కాలనీ, బాపూజీ నగర్ తదితర ఏరియాలలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

c m y k

ఎన్నికలు పకడ్బందీగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలి

▸ రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ


సమావేశంలో మాట్లాడుతున్న అరుణశ్రీ

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా వ్యవహరించి సజావుగా ఎన్నికల పోలింగ్ జరిగేలా అప్రమత్తంగా, క్రమశిక్షణ కలిగి ఉండాలని రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ సూచించారు. రామగుండం నియోజవర్గం పరిధిలో ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో సెక్టర్ ఆఫీసర్లకు ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు.గత ఎన్నికలలో రామగుండం నియోజకవర్గ పరిధిలో అతితక్కువ పోలింగ్‌వాతం 71గా నమోదు అయిందని, ఈసారి పోలింగ్ శాతం పెరిగేలా అవగాహన సదస్సులు స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించి, ఓటర్ స్లిప్పులు పంపిణీ సకాలంలో వేగవంతంగా ముగించడం సెక్టార్ అధికారుల బాధ్యత అని తెలియజేశారు. ఏదైనా లోపం వల్ల పోలింగ్ భంగం కలిగినట్లయితే వెంటనే 30నిమి షాల సమయంలోపు తిరిగి పోలింగ్ ప్రారం భించాలని ఆదేశించారు. ఈవీఎం పరికరాల పనితీ రు మరి కమిషనింగ్‌పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరా, వీడియో కవరేజ్ లోపం కలగకుండా నిరంతరం రికార్డ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్. నాగేశ్వర్, ఏఆర్‌వోలు కుమాంస్వామి, జ్యోతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం తనిఖీ

నవతెలంగాణ- పెద్దపల్లి
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవీఎం గోదాంను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ కుమార్ తదితరులున్నారు.

ఉన్నతస్థాయికి చేరుకునేందుకు విద్య తోడ్పడుతుంది

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ- పెద్దపల్లి
జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్య ఎంతగానో తోడ్పడుతుందని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో నిర్వహించిన పేరెంట్, టీచర్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని, పిల్లలను తప్పనిసరిగా రోజు పాఠశాలకు పంపాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.విమల, టీచర్లు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ వెంకటేశం, సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో యాదవులకు సముచిత స్థానం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్


మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో యాదవుల సంక్షేమానికి సముచిత స్థానం కల్పించడం పట్ల ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షుడు తమ్మడబోయిన ఓదెలు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ్, సంఘం జిల్లా నాయకులు పెగడ రమేష్ యాదవ్, జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారబోయిన నర్సింహా యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిన కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. సమావేశంలో నాయకులు గాజనవేన సదయ్య యాదవ్, ధారవేన పోచం యాదవ్, బండ గోపాల్ యాదవ్, రాజం శంకర్ యాదవ్, నెత్తెట్ల కొమురయ్యలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం నియోజవర్గ పరిధిలో శనివారం లక్ష్మీనగర్ చౌరస్తా, వ్యాపారస్తుల కూడలీ, పరిసర ప్రాంతాల్లో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన సదస్సు, భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని స్థానిక లక్ష్మీ నగర్ చౌరస్తా వ్యాపారస్తుల కూడలీ, పరిసర ప్రతి ఒక్కరూ తమరు వినియోగించుకోవాలని, నవంబర్ 30 రోజున తప్పకుండా వారి వారి నియోజకవర్గంలోని అందుబాటులో ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారి ఉపన్యసించారు. కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత సభను విజయవంతం చేయండి

సభస్థలిని పరిశీలించిన మంథని మున్సిపల్ చైర్మన్


సభాస్థలిని పరిశీలిస్తున్న పుట్ట శైలజ

నవతెలంగాణ-రామగిరి
రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాలలో నేడు టీబీజీకేఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ సభను విజయవంతం చేయాలని, మంథని మున్సిపాలిటీ చైర్మన్ పుట్ట శైలజ కోరారు. శుక్రవారం వాణి పాఠశాల ఆవరణలో పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకేసీ రవీందర్, టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పల్లె ప్రతిమ, పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, ధర్ముల రాజు సంపత్, బీఆర్ఎస్,టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవ్వ.. మీ ఓటు కాంగ్రెస్ పార్టీకే

నవతెలంగాణ-మంథని
మంథని మండలంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా వయోవృద్ధులను యువకులను నాయకులు కలిసి అవ్వ... అక్క.... మీ ఓటు కాంగ్రెస్ పార్టీకే వేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోకమిటీ చైర్మన్, ఏఐసీసీ సెక్రటరీ,ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని మండల పరిధిలోని ఆరెందా, వెంకటాపూర,మల్లారం గ్రామాల్లో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బాణయ్య, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలతో గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎంపీపీ కొండ శంకర్,జిల్లా సెక్రటరీ కుడుదుల వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, మంథని సురేష్, డీఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు నూకల కమల్, సర్పంచ్ చెన్నవేణి సదానందం,యూత్ కాంగ్రెస్ మండల సెక్రటరీ ఎరుకల సురేష్,యూత్ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గోదావరిఖని:



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఈడీసీ,టీటీసీ, ఎన్టీ పీసీ ఆడిటోరియంలో హాల్ పలు డిగ్రీ, పీజీ విద్యార్థులచే ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగం, మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యా ర్థులకు అవగాహన కల్పించారు.శనివారం రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ సింగ్ రానా సమక్షంలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులకు ప్రాముఖ్యత సమావేశం ఏర్పాటు చేశామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూ నేటితరం విద్యార్థులే నూతన ఓటర్లు యువ ఓటర్లని, చాలా చురుకైన సామర్థ్యం ప్రదర్శనతో సమాజంలో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, సమాజం,విద్య పట్ల గౌరవం, క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, ఏఆర్‌వోలు కుమ్మరస్వామి జ్యోతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించండి

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి మోసపోయారని, ఈఎన్నికలలో బీఎస్పీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. శనివారం పట్టణంలోని 31,32 వార్డ్ లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గడప గడపకు ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీఎస్పీ మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమరయ్య పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కౌన్సిలర్లు పోతాని పురుషోత్తం, రాజం మహంతా కృష్ణ యాదవ్, సాబీర్ ఖాన్, మాజీ వార్డ్ సభ్యులు మర్రిపల్లి సతీష్-జలజ, సిరవేణి స్వప్నలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
7
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో అచీవర్స్ విద్యార్థుల చోటు

నవతెలంగాణ-కరీంనగర్ : స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో విద్యార్థులు ఏకధాటిగా 40 నిమిషాలు తెలంగాణ జానపదాలపై నృత్యాలు చేసి బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సాధించారు. కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..మొట్టమొదటగా తెలంగాణ జానపద గేయాలపై ఏకధాటిగా 40 నిమిషాలు 220 విద్యార్థులు నృత్యాలు చేసి ఘనత సాధించిన తొలి పాఠశాలగా అచీవర్స్ విద్యార్థులు బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్, అవార్డును పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవికి ప్రదానం చేసి అభినందించారు. బినారిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు డాక్టర్ రాజేష్ కుమార్, జి.రజని రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం..



నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు వివరిస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. విద్యార్థి నాయకుడు అన్నం ప్రవీణ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని.. వైన్స్ నోటిఫికేషన్లు మాత్రం సక్రమంగా కొనసాగుతున్నాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు మాత్రం మొత్తం అక్రమాలే అని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యాక్రమంలో విద్యార్థి నాయకులు కారింగుల రాజేందర్, తోడేటి మధు, గుండారపు సాయి, గందం రవి, అనిల్, శివ ఏబూషి అజయ్, ఇటుకాల గణేష్, పచ్చిమట్ల బాను, పొనగంటి కార్తీక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ - హుజూరాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం బొత్తలపల్లె గ్రామ సర్పంచ్ సుంకరి స్వరూప శనివారం కాంగ్రెస్ పార్టీలో వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో చేరారు. ఎన్నికల ప్రచారం బొత్తలపల్లె గ్రామ ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబుకు కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు.

హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, సిర్సపల్లి, రాంపూర్, జూపాక గ్రామాల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆరోపణలు చేస్తే నాలుక కోస్తారు..

మేడిపల్లికి సుంకె హెచ్చరిక.. నిరూపించాలని సవాల్

నవతెలంగాణ - గంగాధర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

'ఖబర్దార్.. నిరాధా రమైన ఆరోపణలు చేస్తున్నావ్.. ప్రజలు, పార్టీ శ్రేణులు నాలుక కోస్తారంటూ' కాంగ్రెస్ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యంను బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడారు. దళితబంధు పథకంలో కమీషన్లు దండుకుంటున్నట్టు కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం చేసిన ఆరోపణల్లో ఎంతమాత్రం నిజంలేదని తీవ్రంగా ఖండించారు. దళితబంధు పథకంలో ఏ ఒక్క వ్యక్తి దగ్గర కమీషన్ కింద తాను 3 లక్షల రూపాయలు తీసుకోలేదని, తీసుకున్నట్టు నిరూపిస్తే తల నరుక్కుంటానని అన్నారు. కమీషన్లు దండుకుంటున్నానని ఆరోపణ చేయడం మానుకోవాలని.. లేదంటే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నాలుక కోస్తారని హెచ్చరించారు. దళిత బంధు పథకంలో కమీషన్లు తీసుకున్నట్టు చేస్తున్న ఆరోపణలపై తాను మధురానగర్ చౌరస్తా కూడలిలోని అంబేద్కర్ విగ్రహం విగ్రహం వద్ద బహిరంగ చర్చకు సిద్ధమని, తన సవాల్‌ను స్వీకరించి నిజ నిరూపణకు రావాలని కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు సవాల్ విసిరారు. గర్శకుర్తి, గోపాల్ రావుపేట గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ వెల్లడించారని, అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ జీవో ఇస్తారని అన్నారు. ఉద్యమకారుడినని, ఉన్నతంగా చదువుకున్నానని చెప్పుకునే మేడిపల్లి సత్యం అసభ్య పదజాలంతో మాట్లాడే నీవు ఏం చదివిన చదువు సన్యాసి చదువా అంటూ సుంకె రవిశంకర్ చురకలు వేశారు. పార్టీ ఫండ్ రాగానే దాచుకుని, దోచుకోవడం మేడిపల్లి నైజమని విమర్శించారు. దండం పెట్టి కోరుతున్న ఓటర్లు ఆలోచించాలని, అబద్ధాలు చెబుతూ మోసపూరితమైన మాటలు మాట్లాడుతున్న సత్యం మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. సమావేశంలో నాయకులు, ప్రజాప్రతినిధులు గునుకొండ బాబు, షుక్కుర్, దూలం బాలగౌడ్, పడితపెల్లి కిషన్, మేచినేని నవీన్‌రావు, నాగరపు సత్యనారాయణ, వేముల దామోదర్, మడ్లపల్లి గంగాధర్, వేముల లావణ్యఅంజి, అట్ల రాజిరెడ్డి, ఆకుల మధుసూదన్, మహేశుని ఈశ్వరయ్య, మల్లారెడ్డి, దోమకొండ మల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.

ఎక్కడికైనా వస్తా.. అవినీతిని నిరూపిస్తా..

సవాల్‌ను స్వీకరించిన మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - గంగాధర



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం

బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అవినీతిని నిరూపించడానికి ఎక్కడికైనా వస్తా.. అవినీతిని నిరూపిస్తానంటూ కాంగ్రెస్ అభ్యర్థి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. మధురానగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తడిబట్టలతో స్నానం చేసి కొండగట్టు అంజన్న ఆలయానికి రావాలని.. తాను కూడా తడి బట్టలతో స్నానం చేసి వస్తానని, అక్కడే అవినీతి ఆరోపణలు, నిజా నిజాలు తెల్చుకుందామని అన్నారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విసిరిన సవాల్‌కు తాను సిద్ధమేనని, అంబేద్కర్ చౌరస్తా కైనా.. కొండగట్టు అంజన్న ఆలయానికైన రావడానికి సిద్ధమేనని అన్నారు. నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి డబ్బులు తీసుకున్న మాట నిజం కాదా.. అని ప్రశ్నించారు. కుల సంఘ భవనాలు ఇచ్చిన చోట ఆ కుల సంఘ నాయకులు, ఆ గ్రామాల నుండి కమీషన్లు తీసుకున్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. గర్షకుర్తి, గోపాల్‌రావుపేట గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తానని ప్రకటించిన సీఎం ఈ పదేండ్ల కాలంలో ఎందుకు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేశాడన్నారు. ఇప్పుడే చేస్తానని ప్రకటించడం ఎన్నికల స్టంట్ కాదా అని ప్రశ్నించారు. గంగాధరలో జరిగిన సభ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ కాదని, అది సుంకె రవిశంకర్ తుది వీడ్కోలు సభ అని విమర్శించారు. సీఎం హోదాలో అబద్దాలు మాట్లాడుతూ ప్రజలను మోసం, దగా చేయడం తగదన్నారు. కొండగట్టు అభివృద్ధికి రూ.500కోట్లు, 1000 కోట్లు ఖర్చు చేస్తానంటూ సీఎం ప్రకటన చేస్తున్నాడే తప్ప నేటికీ పది రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. వినోద్ కుమార్ ఓటమి చెందిన రోజు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దావత్ చేసుకున్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ అంజనీ ప్రసాద్, కొండగట్టు ఆలయ ధర్మకర్త పుల్కం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్, కాంగ్రెస్ నాయకులు బండపల్లి యాదగిరి, రమేష్, కనుకయ్య, భాస్కర్, మల్లారెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మంత్రి గంగుల ప్రచారం

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్



కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లి, ఫకీర్‌పేట, జూబ్లీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ఎంపీగా బండి సంజయ్ అందరిని దోచుకొని కోట్లు సంపాదించాడని.. ఓటుకు ఇరవై వేలు ఇద్దామని సిద్ధమయ్యాడని ఆరోపించారు. ఆయన ఇచ్చే డబ్బు మనదేనని తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎంపీగా గెలిచి నాలుగేండ్లలో బండి సంజయ్ ఒక్క గ్రామానికి వచ్చింది లేదని.. మళ్లీ ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పేందుకు వస్తున్నాడని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని వాళ్లకు ఓట్లు వేయించుకొని మాయం అవడం తప్ప తెలిసిందేమీ లేదని అన్నారు. తాను ఎల్లప్పుడూ మీ కళ్ళ ముందే మీ ఆపదలో అండగా ఉన్నానని గుర్తు చేశారు. దుబ్బపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని, అందరికీ దలితబంధు అందజేస్తామని, మిగిలిన బీసీ సాయం కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లంతకుంట మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ సరిగుమ్ముల పావనివెంకటేష్, ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు రాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని రద్దుచేసి వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు.

వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ - సైదాపూర్ : మండలంలోని ఘన్పూర్ గ్రామంలో జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పారపు మీనయ్య (72) అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు తిప్పారపు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను సమీక్షించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమెలా సత్పతి

నవతెలంగాణ - భగత్‌నగర్ : అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో పోలింగ్ కేంద్రాలలోని ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పోలింగ్ రోజున జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, విద్యుత్, మొదలగు మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలలో రాజకీయ పార్టీలకు చెందిన రంగులు వాడకుండా జాగ్రత్తపడాలని, పంచాయతి సెక్రటరీలు, వ్యవసాయశాఖ ఏఓల సహకారంతో ప్రతి ఓటరుకు పోల్ చిట్టీలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించడంతో పాటు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఓ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీలకు పారడైజ్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మెన్

నవతెలంగాణ - కొత్తపల్లి : పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళోత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీలకు స్థానిక పారడైజ్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. ఆర్ట్స్ కళా విభాగంలో బి.వంశీ, ఆర్.సిరి సాంప్రదాయ బొమ్మలు, ఆటల విభాగంలో బి.మేఘన, పి.వంశీ, నాటక విభాగంలో పి.శ్రీమాన్‌రెడ్డి, నృత్య పోటీల నుంచి జె.శ్రీశాంత్, తోలు వాయిద్యాల విభాగం నుంచి టి.స్టాలిన్ ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో అభినందన సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏఓ కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తా

భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి వద్లకొండ రవికుమార్‌రెడ్డి

నవతెలంగాణ - సైదాపూర్ : అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని భారత చైతన్య యువజన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వద్లకొండ రవికుమార్‌రెడ్డి అన్నారు. సైదాపూర్ మండలంలోని ఆయన స్వగ్రామం గర్రెపల్లిలో ప్రచారం నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రైతుకు ఒక్క ఆవు, 50 మంది రైతులకు కలిపి ఒక్క ట్రాక్టర్, స్పేర్ ఇతర ముఖ్యమైన వ్యవసాయ పరికరాలు అందిస్తామన్నారు. కౌలు రైతు కోసం ప్రత్యేక చట్టం చేసి కౌలు పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. తమ చెరుకు రైతు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

23వరకు హోమ్ ఓటింగ్ సౌకర్యం

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేల సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్



జిల్లాలో 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్న, కరోనా బాధితులకు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారి కోసం నవంబర్ 22 నుంచి 23వ తేదీ వరకు సదుపాయాన్ని కల్పించినట్టు కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 80 సంవత్సరాలు పైబడి, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం కలిగి ఉండి, కోవిడ్ బారిన పడిన వారి కోసం 12డి ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగా ఓటింగ్‌కు 12డి ద్వారా దరఖాస్తు చేసుకున్న 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం కలిగి ఉన్న 373 మంది వికలాంగులు, 80 సంవత్సరాలు పైబడిన 644 మంది కోసం ఈ నెల 22, 23, 24వ తేదీలలో హోమ్ ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్లకు బీఎల్ఓల ద్వారా పోల్ చిట్టీలను అందించేలా చర్యలు తీసుకుంటామని, వాటితో పాటు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ఫొటో గుర్తింపు కార్డులలో ఏదైన ఒక ఒరిజినల్ ధృవీకరణలను పోలింగ్ కేంద్రానికి వెంట తెచ్చుకోవాలని తెలపాలని ఆదేశించామని చెప్పారు. అనంతరం జిల్లాలో పోలింగ్‌కు చేపట్టిన చర్యలను గురించి వివరించడంతో పాటు టెండర్ ఓటు లాంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆయా పార్టీల ప్రతినిధులు గాలి అనిల్ కుమార్, సిరిసిల్ల అంజయ్య, నాంపెల్లి శ్రీనివాస్, మోహనచారి, సయ్యద్ బర్కత్ అలీ, సత్తినేని శ్రీనివాస్, ఒంటెల సత్యనారాయణరెడ్డి, కళ్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్సీ ఎన్ఆర్ ఆన్‌లైన్‌పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - హుజూరాబాద్



వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షల నామినల్ రోల్ ఆన్‌లైన్ చేయడంపై హుజురాబాద్ డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, శంకరపట్నం, సైదాపూర్ మండలాలకు చెందిన పాఠశాలల ఉపాధ్యాయులతో డీఈవో కార్యాలయ సెక్టోరల్ అధికారి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు ఎలా చెల్లించాలి, ఫీజు చలానా జనరేట్ చేసేటప్పుడు అవలంబించాల్సిన పద్ధతులపై వివరించారు ఆన్‌లైన్ చేసే సమయంలో ఆయా పాఠశాలల బాధ్యులు ప్రతి ఒక్కటి ఒకటి రెండు సార్లు పరిశీలించాలని ఆయన సూచించారు అనంతరం హుజూరాబాద్ ఎంఈఓ కేవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గతంలో 10వ తరగతి నామినల్ రూల్ ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో ఉండేవని కానీ ఈ ఏడాది ఒక్క ఆన్‌లైన్‌లోనే ఉంటుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సందేహాలు తీర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జమ్మికుంట ఎంఈఓ విడపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు జి.సమ్మిరెడ్డి, సీఆర్పీలు రంగు దామోదరచారి, రాజిరెడ్డి, మధు పాల్గొన్నారు.

అంతర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ - హుజూరాబాద్



ఎంపికైన రమ్య, రష్మిక

తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో ఈ నెల 22 నుండి జరిగే అంతర యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ తరపున హుజురాబాద్‌కు చెందిన రమ్య, రష్మిక ఎంపికయ్యారని హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కోచ్‌లు అంజయ్య, తాళ్ల దామోదర్ తెలిపారు. జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ తరపున నిర్వహించిన కబడ్డీ పోటీలలో రమ్య, రష్మిక అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్ యూనివర్సిటీ పోటీలకు సెలక్షన్ అయ్యారని తెలిపారు. వారిని హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు అభినందించారు.

రాష్ట్రస్థాయి క్యాంప్‌నకు సిద్ధార్థ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల అకాడమిక్ డైరెక్టర్

భగత్ నగర్‌లోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థి ఇండియా లార్జెస్ట్ ఆన్‌లైన్ టాలెంట్ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వీవీఎం) పోటీ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబరిచింది. 8వ తరగతి చదువుతున్న అక్షర రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్యాంప్‌నకు ఎంపికైంది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థినిని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థినిని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

హాస్టల్ విద్యార్థుల పాకెట్‌మనీ విడుదల చేయాలి

- కళాశాల హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ

నవతెలంగాణ - కరీంనగర్



వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ

పెండింగ్‌లో ఉన్న హాస్టల్ విద్యార్థుల పాకెట్ మనీ విడుదల చేయాలని, కళాశాల హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ మనీ విడుదల చేయాలని, కళాశాల హాస్టల్ విద్యార్థులకు మూడు సంవత్సరాల నుంచి పాకెట్ మనీ రావట్లేదు, హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని చెప్పి ఎస్సీ డీడీ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నతనేయల్‌కి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.500 ప్యాకెట్ మనీ మూడు సంవత్సరాల నుంచి విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, అధికారులు ఎస్సీ వెల్ఫేర్ అధిక బడ్జెట్ ఉన్న రెగ్యులర్‌గా విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన ప్యాకెట్ మనీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇప్పటి వరకు మెస్‌చార్జీలు పెంచిన పేరుకు మాత్రమే ఉన్నది, దాన్ని అమలు చేయడంలో విఫలమైందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ హాస్టల్ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, హాస్టల్స్‌లో విద్యార్థులు సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, జిల్లా కమిటీ సభ్యురాలు, లావణ్య, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంటర్‌ప్రైజ్ ఎక్స్‌ప్లోరేషన్ వర్క్‌షాప్

నవతెలంగాణ-కరీంనగర్



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బీబీఏ విద్యార్థినుల కోసం అవుట్ బౌండ్ ట్రైనింగ్ 'ఆల్ఫోర్స్ ఎంటర్‌ప్రైజ్ ఎక్స్‌ప్లోరేషన్-2023' శనివారం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనేజ్‌మెంట్ విద్యార్థినులు అనుకోని క్లిష్ట పరిస్థితులలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో, అలాగే బృంద కార్యక్రమాలలో సభ్యుల మధ్య సహకారం పెంపొందించడానికి, నాయకత్వ లక్షణాలను పటిష్టం చేసుకోవడానికి ప్రత్యక్ష అనుభవం ద్వారా తమ కాలేజీ విద్యార్థినుల కోసం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్లు సుభాష్ తేజ్, బాలాజీ, చైతన్య, తిరుమల్ శిక్షణ శిబిరం నిర్వహించారు. సుభాష్ తేజ్ మాట్లాడుతూ..ఆల్ఫోర్స్ యాజమాన్యం వారి విద్యార్థినుల కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వారికి భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని, నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే రూపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, బీబీఏ గ్రూపు హెచ్ఓడీ గుండా శ్రీనివాస్, అధ్యాపకులు, మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

60 శాతం మందికి హార్మోన్ ఇన్‌బ్యాలన్స్

- కరీంనగర్ డీఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి
- ఐవీఎఫ్‌తో గర్భం దాల్చిన తల్లులకు సత్కారం



తల్లులను సత్కరించిన డీఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి

నవతెలంగాణ-కరీంనగర్

హార్మోన్ ఇన్‌బ్యాలన్స్‌తో 60 శాతం మంది బాధపడుతున్నారని కరీంనగర్ డీఎంహెచ్ఓ డాక్టర్ లలిత దేవి తెలిపారు. ఈ సమస్యను ఆదిలోనే చికిత్స తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్‌లో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులను శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఒయాసిస్‌లో 73 శాతం సక్సెస్ రేటు ఉండటం అభినందించదగ్గ విషయమన్నారు. నాణ్యమైన చికిత్స అందించడం ముఖ్యమన్నారు. కరీంనగర్‌లో 13 ఐవీఎఫ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జిగ్నా తమగోండ్ మాట్లాడుతూ..'ఒయాసిస్' లో అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు కలవన్నారు. సున్నా స్పెర్మ్ కౌంట్ ఉన్న పురుషులు పితృత్వాన్ని సాధించడంలో మైక్రోటీస్ (మైక్రోసర్జికల్ టెస్టిక్యులర్ స్పెర్మ్ ఎక్స్‌ట్రాక్షన్) లాంటి అధునాతన పద్ధతులను అందిస్తున్నామని తెలిపారు. ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ అనేది ఒక అధునాతన సాంకేతికత అని, ఇది క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు. సంతానోత్పత్తిని కాపాడుకోవడానికి, తర్వాత గర్భం దాల్చడానికి సహాయపడుతుందని తెలిపారు. పీజీటీ (ప్రీ-ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్), ఈఆర్ఏ (ఎండోమెట్రియల్ రిసెప్టివిటీ అర్రే) ద్వారా ఐవీఎఫ్ సక్సెస్ రేటును మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. నిశ్చల జీవనశైలి, నిద్రలేమి, ఊబకాయం, ఆలస్యమవుతున్న మాతృత్వం, పీసీవోఎస్ తదితర కారణాల వల్ల వంధ్యత్వం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. వంధ్యత్వాన్ని అధిగమించి తల్లిదండ్రులుగా మారవచ్చని తెలిపారు.

గుంతను పూడ్చిన మాజీ ఎంపీటీసీ మధు

నవతెలంగాణ - రామడుగు



మండలంలోని దేశరాజుపల్లి జోజిరెడ్డి మిల్లు కల్వర్టు వద్ద రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరిగుంది. గురువారం రాత్రి వెదిర గ్రామానికి చెందిన శనిగరపు మల్లేషం తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు స్పందించి సిమెంట్‌తో గుంతను పూడ్చివేసాడు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విజయం



ప్రైజ్‌తో విద్యార్థులు

నవతెలంగాణ-కరీంనగర్

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో శనివారం జరిగిన ఇంటర్ కాలెజియేట్ కబడ్డీ పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని 18 కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు. పోటీలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు ఫైనల్‌లో తలపడగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్ 26-22 స్కోరు తేడాతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీలక్ష్మి విద్యార్థినులను, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గండ్ర శ్రీధర్ రావును అభినందించారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు. ఈ పోటీల సందర్భంగా యూనివర్సిటీ కబడ్డీ జట్టును కూడా ఎంపిక చేయడం జరిగిందని శ్రీధర్ రావు తెలిపారు. ఈ పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు, స్పెషల్ యాక్షన్ టీమ్స్ తనిఖీలు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీంల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్, తనిఖీలు చేపట్టినట్టు కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా జూపాక, కనుకులగిద్ద, కందుగుల గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. పలు గ్రామాల్లో వీధి సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం కల్పించారు. కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సీఐ రమేష్, హెడ్ క్వార్టర్ నుంచి స్పెషల్ యాక్షన్ టీంలు, స్థానిక పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో యువకుల చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రామగిరి
రామగిరి మండలంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా రామగిరి మండలం ఎన్నికల ఇన్‌చార్జీ మద్దిపాటి శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో మంథని ప్రాంతంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై యూత్ ప్రెసిడెంట్ వెంకటేశ్,శ్రీకాంత్ ఉదయ్ అధ్వర్యంలో పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో పోరండ్ల శ్రీకాంత్, కారమ్ సంపత్, కిషోర్, సుద్దాల శ్రీకాంత్, అనిల్, అక్షయ్‌లతో పాటు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షుడు శెంఖేసి రవీందర్‌లు ఉన్నారు.

విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌ల పంపిణీ



జామెట్రి బాక్స్‌లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
మంథని సుమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖనికి చెందిన సుమన్ కుటుంబ సభ్యుల సహకారంతో స్థానిక అశోక్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యా ర్థులకు అవసరమైన జామెట్రి బాక్స్‌లను ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మల్లేష్ చేతుల మీదుగా జామెట్రీ బాక్స్‌లను పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ష ఫౌండేషన్ ఫౌండర్ బూడిద హర్ష, మంథని సంధ్యారాణి, అభిషేక్, తదితరులున్నారు.

జాతీయ కరాటే టోర్నీలో షిటోరియా కరాటే విద్యార్థుల ప్రతిభ



బహుమతులు సాధించిన షిటోరియా కరాటే విద్యార్థులు

నవతెలంగాణ-మంథని
కరీంనగర్ లోని బి.ఆర్ అంబేద్కర్ స్టేడయంలో జాతీయ కరాటే పోటీలలో పాల్గొని మంథని సిటోరియా కరెక్ట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.కాయి రాష్ట్ర స్పోర్ట్ కమిషన్ కావేటిసమ్మయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ కటా, కుమితి విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు,వెండి,కాంస్య పథకాలను సాధించారు.

ఎమ్మెల్సీ కవిత సభా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ



సభాస్థలిని పరిశీలిస్తున్న ఏసీపీ తుల శ్రీనివాసరావు

నవతెలంగాణ-రామగిరి
రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల గ్రౌండ్‌ను శనివారం గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు పరిశీలించారు. ఎమ్మెల్సీ, టీబీజీకేస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కవిత మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కు మద్దతుగా ప్రచారానికి రానున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట మంథని సీఐ గడికొప్పుల సతీష్, రామగిరి ఎస్సైలు కటికే రవి ప్రసాద్, పురుషోత్తం దివ్య ఉన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు
కృషి చేస్తున్న శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-మంథని
మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందపరిచినందుకు మంథని మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించినట్లు కిరణ్ పేర్కొన్నారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించి మ్యానిఫెస్టోలో పొందపరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-రామగిరి
రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పెరుమళ్ల శ్రావణ్ కుమార్, సాయికుమార్ పన్నూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో చేరగా వారికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల
కార్డుల పంపిణీ



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-సుల్తానాబాద్
పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపుకై పట్టణంలో ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోతున్న ఆరు గ్యారంటీ పథకాల కార్డులను కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో షాపులలో పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిషాత్ రఫీక్, ఫహీమ్, మోబిన్, మాజిద్, ఫారుక్, కుమార్ కిషోర్, పొన్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

సూరయ్యపల్లిలో ఇంటింటా ప్రచారం



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న

నవతెలంగాణ-మంథని
మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్, మంథని నియోజకవర్గం అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు,పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటి ఇంటికి వెళ్లి బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధుకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, గ్రామసర్పంచ్ భీముని పుష్ప, ఎంపీటీసీ చెరుకుతోట ఓదెలు,మాజీ ఎంపీటీసీ భీముని వెంకట స్వామిలు పాల్గొన్నారు.

రామగుండం కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి భయం

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్‌కు ఓటమి భయం పట్టిందని, ఆంధ్రా ప్రాంత తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా తనపై విషం కక్కుతున్నాడని బీఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థులు పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా హుందాగా ప్రచారం చేసుకొనేవారని, తాము గెలిస్తే చేయనున్న అబివృద్ధి పనులను ప్రజలకు వివరించేవారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న మక్కాన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని టీడీపీ యువజన నాయకుడు నాగశ్రావణ్ కిలారు సంస్థ పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ ద్వారా జీడీకే డిజర్వ్ బెటర్ పేరిట ఫేస్ బుక్ వాల్‌పై మార్ఫింగ్ చేసిన తన పోటోలను నీచమైన కామెంట్స్, పాటలతో పోస్ట్ చేయిస్తున్నాడని ఆరోపించారు. వారికి మక్కాన్ సింగ్ ఐడీ, మెయిల్‌తో పేమెంట్ పంపిస్తున్నార న్నారు.ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిటి.స్వామి, కౌశిక హరిలు పాల్గొన్నారు.

కోరుకంటి చందర్
కుమార్తె ప్రచారం



కార్మికులతో మాట్లాడుతున్న కోరుకంటి ఉజ్వల

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
8వ కాలనీలోని 15వ డివిజన్‌లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల శనివారం ప్రచారం నిర్వహించారు.15వ డివిజన్ లో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్‌ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.ఆమె వెంట దాసరి బాలరాజు,పులి రాకేష్,కుమార్ నాయక్,మహిళా అధ్యక్షురాలు విజయా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధూకర్‌ను గెలిపించాలి : బీసీ సంఘాల నాయకులు



నవతెలంగాణ-రామగిరి
మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించాలని బీసీ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శనివారం విలేఖరుల సమావేశంలో బహుజన సేన, బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించుకోవాలని బహుజన సమాజానికి పిలుపునిచ్చారు. బీసీ సమాజం అభివృద్ధి చెందకపోవడానికి కారణం విద్య ,వైద్య వ్యాపార రాజకీయ రంగాలలో బీసీ నాయకత్వం లేకపోవడం కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అబద్ధాలతో రాజకీయ పబ్బం గడుపుతున్న బండి సంజయ్

కరీంనగర్ మేయర్ సునీల్‌రావు

నవతెలంగాణ-కరీంనగర్

అబద్ధాలు, అసత్యాలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుతున్న బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ప్రజలు రాజకీయం నుంచి తప్పించడం ఖాయమని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్‌లోని విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కరీంనగర్‌లో జరుగుతున్న శాసన సభ ఎన్నికల నేపథ్యంలో బరిలో నిలిచిన మంత్రి గంగుల కమలాకర్ 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమం విశేషాలను ప్రజలకు చెబుతూ ప్రచారంలో ఓట్లు అడిగి ప్రజల దీవేనలు కోరుతున్నామన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రం ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఏ ఎన్నికల్లో అయినా అబద్ధం, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గెలిచిన వ్యక్తి ప్రజల మధ్య లేకుండ, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి బండి సంజయ్ అని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగర ప్రజలను ప్రలోభ పెట్టేందుకు లక్ష మొబైల్ ఫోన్లు తెచ్చినట్లు మాకు కచ్చితమైన సమాచారం ఉందని ఆరోపించారు. కరీంనగర్ నగర అభివృద్ధి కోసం మా నాయకులు గంగుల కమలాకర్, బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తెచ్చిన వేల కోట్ల నిధులకు సంబంధించిన జీవో లతో సహా మా వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ విషయంలో చర్చకు మేము సిద్ధమని సవాల్ విసిరాం కానీ బండి సంజయ్ స్పందించడం లేదన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కోసం మీరు తెచ్చిన నిధుల వివరాలు ఒక్కటి ఉన్నా ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, గంట కళ్యాణి శ్రీనివాస్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, దిండిగాల మహేష్, శ్రీదేవి చంద్రమౌళి, బుచ్చిరెడ్డి, వాలా రమణ రావు, పిట్టల వినోద శ్రీనివాస్, ఎడ్ల సరిత అశోక్, కో ఆప్షన్ సభ్యులు నందెల్లి రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ సునీల్ రావు

ఈటలకు పరాజయం తప్పదు..

కాంగ్రెస్ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి


మాట్లాడుతున్న పత్తి కృష్ణారెడ్డి

నవతెలంగాణ - హుజూరాబాద్

నమ్మి గెలిపించిన హుజూరాబాద్ ప్రజలను మోసం చేసి గజ్వేల్‌కు వెళ్లిన ఈటల రాజేందర్‌కు హుజూరాబాద్, గజ్వేల్‌లో ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. హుజూరాబాద్ ప్రజలు ఏడుసార్లు గెలిపిస్తే ఏం అభివృద్ధి చేశాడో ప్రజలకు వివరించాలని అన్నారు. ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పేరుతో విజయం సాధించిన ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం ద్వారా హుజూరాబాద్‌కు ఎన్ని నిధులు తెచ్చాడో ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. ఈటల రాజేందర్ బీఆర్ఎస్ కోవర్ట్‌గా ఉన్నట్లుగా ప్రజల అనుమానిస్తున్నారని.. అందుకే తనకు నచ్చని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని తొలగించి సీఎం కేసీఆర్‌కు దగ్గరవాడైన కిషన్‌రెడ్డిని నియమించుకునేటట్లు చేశాడని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు మంచి గుణాలు ఉన్నాయని.. అందుకే అతడికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని.. హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి, సాహెబ్ హుస్సేన్, ఎండి.అప్సర్, రజిత, గడ్డం దీక్షిత్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్ని నిధులు తీసుకువచ్చావో నిరూపించు..

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

నవతెలంగాణ-కరీంనగర్

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తీసుకువచ్చావో నిరూపించు అని నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎంపీ బండి సంజయ్‌కి సవాల్ విసిరారు. స్థానిక 37వ డివిజన్ మీసేవ కార్యాలయంలో మీడియాతో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ మాట్లాడుతూ..మంత్రి గంగుల ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. 'కరీంనగర్ అభివృద్ధి కోసం రూపాయి తేలేదని నిరూపించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం, తెచ్చానని నువ్వు మహాశక్తి ఆలయంలో అమ్మవారిపై ప్రమాణం చేస్తావా! తేలేదని ప్రమాణం చేసేందుకు మేము సిద్ధం' అపి అన్నారు. భూకబ్జా చేశాడని ఆరోపిస్తున్న మీరు.. ఎక్కడ చేశాడో నిరూపించాలి.. లేకపోతే అమ్మవారి ఎదుట చెంపలు వేసుకుని తప్పు ఒప్పుకోవాలి అన్నారు. ఓటమిని అంగీకరిస్తూ మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కరీంనగర్ ప్రజలు బండి సంజయ్ బై బై అంటున్నారు అని, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పాదయాత్ర పేరుతో కోట్లాది రూపాయల పార్టీ ఫండ్‌ను దుర్వినియోగం చేశారని, ఆ పార్టీ అధిష్టానం పదవి నుంచి తొలగించి బయటకు విసిరేశారు, తర్వాత పార్టీ పెద్దల కాళ్లు పట్టుకుని జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని తెచ్చుకున్నాడని విమర్శించారు. మంత్రి గంగుల విజయాన్ని జీర్ణించుకోలేని బండి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్, నవాజ్, వాజిద్, సాయి, హరీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - సైదాపూర్

మండలంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తూ, హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వొడితెల సతీష్ కుమార్‌ను కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు కూతురు విద్యాన్‌రెడ్డి, అనగొని వీరన్నగౌడ్, పైడిపెల్లి రవీందర్‌గౌడ్, పోలోజు రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టించిన కేసీఆర్

-టీపీసీసీ అధికార ప్రతినిధి రియాజ్



మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి రియాజ్

నవతెలంగాణ-కరీంనగర్

ఉద్యోగ ఖాళీలపై బిస్వాల్ కమిటీ, టీఎస్పీఎస్సీ చేసిన ప్రకటనలను కేసీఆర్ తప్పుదోవ పట్టించారని టీపీసీసీ అధికార ప్రతినిధి రియాజ్ ఆరోపించారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో పీసీసీ అధికార ప్రతినిధి, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం మీడియా కో ఆర్డినేటర్ మేనేని రోహిత్‌రావు ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ రియాజ్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్ రాష్ట్ర నిరుద్యోగ యువతను నమ్మకద్రోహం చేశాడు అని ఆరోపించారు. 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,50,000 ఖాళీలు ఉంటే, కేవలం 25 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు. టీఎస్పీఎస్సీ చైర్మెన్ గంట చక్రపాణి చేసిన ప్రకటన బిస్వాల్ కమిటీ చేసిన 1.94 లక్షల ఖాళీల ప్రకటనను కూడా పక్కదారి పట్టించిన కేసీఆర్, అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగులకు 80 వేల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, కేవలం 40,000 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చి, వీటిని లీకేజీలు ప్యాకేజీలతో పెండింగ్‌లో పెట్టాడు అని అన్నారు. డీఎస్సీ ద్వారా 26 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కేవలం 5000 మాత్రమే భర్తీ చేశాడు, పోలీస్ ఉద్యోగాలు కూడా ప్రకటనలకే పరిమితమయ్యాయి అన్నారు. ఉద్యోగుల ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్తాయనే విషయాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువతను మరొకసారి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు. నిరుద్యోగ విద్యార్థి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆమె ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోలేదని, షాడో ముఖ్యమంత్రి అని పిలవబడే కేటీఆర్ ప్రకటించాడు అని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు, వీరిలో ఒక్కొక్కరు ముగ్గురు ఓటర్ల చొప్పున 90 లక్షల మందిని ప్రభావితం చేయనున్నారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు, ఇందులో భాగంగానే ఈ నెల 15న హైదరాబాద్‌లో నిరుద్యోగ చైతన్య యాత్ర పేరిట బస్సు యాత్ర ప్రారంభించనున్నారు, ఉద్యోగుల భర్తీకి అవసరమైన క్యాలెండర్ విడుదల చేస్తూ, ఏడాదిలోనే లక్ష ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్‌కి అనుకూలంగా నేటి యువత ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు కాంగ్రెస్‌తో సహా సీపీఐ తెలంగాణ ప్రజా సమితి పార్టీ కూడా మద్దతిస్తున్నాయి. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాలకు తగిన మూల్యం చెల్లించుకోబోతోందని, ఈ పార్టీని రాజకీయ సమాధి చేసేందుకు నిరుద్యోగ యువత కంకణం కట్టుకున్నది అన్నారు. కాంగ్రెస్‌కి అనుకూలంగా ప్రచారం చేస్తూ, నిరుద్యోగ యువతను మోసం చేసిన బీఆర్ఎస్ ఓడించేందుకు పల్లె పల్లెకు తిరుగుతూ నిరుద్యోగ చైతన్య యాత్ర కొనసాగిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నాయకులు తదితరులున్నారు.

మానేరులో అలరించిన బ్లాక్ అండ్ వైట్ డే వేడుకలు

నవతెలంగాణ-కరీంనగర్



కరీంనగర్‌లోని స్థానిక మానేరు విద్యాసంస్థలలో బ్లాక్ అండ్ వైట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణాన్ని నలుపు రంగు, తెలుపు రంగులతో అందంగా అలంకరించారు. నలుపు, తెలుపు రంగులతో కూడిన వస్తువులను సేకరించి ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంత రెడ్డి మాట్లాడుతూ..ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నలుపు, తెలుపు రంగులపై అవగాహన కలిగించేందుకు ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నలుపు, తెలుపు రంగుల విశిష్టతను వివరించారు. ఈ వేడుకల్లో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వర్క్స్ వైస్ రివ్యూ మీటింగ్


మీటింగ్‌లో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-కరీంనగర్

స్థానిక టీఎస్ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో మున్సిపాలిటీ, టీఎస్ ఎన్పీడీసీఎల్ వారు స్మార్ట్ సిటీ వర్క్‌లో భాగంగా టర్న్‌కి బేసిస్‌లో పెండింగ్ ఉన్న పనులను, మెటీరియల్స్ డివల్యూషన్ చేయాల్సిన వర్క్స్ వైస్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పెండింగ్ ఉన్న వర్క్స్ ను తొందరగా కంప్లీట్ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్, మున్సిపాలిటీ ఎస్ఈ నాగమల్లేశ్వర రావు, డీఈలు రాజాం, హరికృష్ణ, కిష్టప్ప, నరేందర్, కే.రాజు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గంగుల తనయుడు హరిహరన్ ప్రచారం



నవతెలంగాణ-కరీంనగర్

దుర్షెడ్ గ్రామంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని ఆధ్వర్యంలో మంత్రి గంగుల కమలాకర్ తనయుడు హరిహరన్, గంగుల సందీప్, గంగుల సాత్విక్‌తో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించుకుంటూ, గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రేఖ, రజిని, రాజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈలో గ్రాండ్ పేరెంట్స్ డే



నవతెలంగాణ - కొత్తపల్లి

రేకుర్తిలోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ (సీబీఎస్ఈ) లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. సెయింట్ జార్జ్, ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యత తెలిపారు. విద్యార్థులు బహు చక్కనైన నృత్యాలతో అలరించారు. గ్రాండ్ పేరెంట్స్ డే ఆహ్లాదకరమైన పోటీలను నిర్వహించి, వారి అనుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సంగీత, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.